క్లుప్తంగా

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి



మాట్లాడుతున్న మంద సుదర్శన్

సిరిసిల్ల అర్బన్: మధ్యాహ్న భోజన కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టాన్ని అమలుచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రూ.10వేల జీతాన్ని అమలుచేయాలన్నారు. సమాన పనికి, సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించి నిత్యావసర సరుకులు ప్రభుత్వమే సప్లై చేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు మీసం లక్షణ్, జుబేదా, లక్ష్మి, నర్సవ్వ, విజయ, ఏఐటీయూ జిల్లా నాయకులు రాములు, అజయ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలుచేయాలి

సిరిసిల్లటౌన్: అంగన్‌వాడీ తదితర స్కీం వర్కర్లు, జీపీ, వేములవాడ ఆలయంలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కదారి రాములు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా ఏఐటీయూసీ కార్యవర్గ కౌన్సిల్ సమావేశం కార్మిక భవన్‌లో జిల్లా అధ్యక్షులు, అజ్జ వేణు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అంగన్‌వాడీ, మున్సిపల్, గ్రామపంచాయతీ, వేములవాడ దేవస్థాన పారిశుద్ధ్య కార్మికులు ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, మిడ్‌డే మీల్స్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇస్తూ, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్మికరంగ అన్ని సమస్యలు పరిష్కరించాలని, ఇందుకు అన్ని ప్రజాసంఘాలతో జిల్లా మహాసభలు నిర్వహిస్తామన్నారు. సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు పంతం రవి, అనసూర్య, మిడ్డే మీల్స్ జిల్లా కార్యదర్శి మీసం లక్ష్మన్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



పెట్రోల్ బంక్ నిర్వహణ గురించి తెలుసుకుంటున్న డీఆర్‌డీఏ పీడీ

గంభీరావుపేట: మండలంలోని లింగన్నపేటలో స్వయం సహాయక సంఘాల మహిళలు నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్‌ను బుధవారం డీఆర్‌డీఏ పీడీ శేషాద్రి సందర్శించారు. మహిళలతో మాట్లాడి బంక్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలు జీవనోపాధులను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదగాలన్నారు. పెట్రోల్ బంక్ నిర్వహణకు ముందుకు వచ్చిన గ్రామైక్య సంఘం మహిళలను అభినందించారు. ఆయన వెంట ఏపీడీ ప్రవీణ్, ఐకేపీ ఏపీఎం దేవయ్య, సీసీలు దోమకొండ సురేందర్, లావణ్య, మహిళలు ఉన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



సిరిసిల్లకల్చరల్: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టూడెంట్స్ కౌన్సిలర్లు శ్రీధర్, సామల వివేకానంద్ అన్నారు. బుధవారం కళాశాలలో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. సైబర్ మోసాలకు గురైతే 1930 నెంబర్‌కు డయల్ చేసి వివరాలు అందించాలన్నారు. సంబంధిత ఆవిష్కరించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు విజయ్, రాజు, లెక్చరర్లు, పాల్గొన్నారు.

నియామకం

ఇల్లంతకుంట: అనంతారం మాజీ ఎంపీటీసీ తీగల పుష్పలతను జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు వనిత బుధవారం నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

పగలే వెలుగులు



బాలరాజుపల్లిలో పట్టపగలే వెలుగుతున్న వీధి లైట్లు

వేములవాడరూరల్: గ్రామ పంచాయతీలపై విద్యుత్ భారం పెరుగుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వేములవాడ రూరల్ మండలంలోని బాలరాజుపల్లి గ్రామంలో పట్టపగలే వీధిలైట్లు వెలుగుతున్నాయి. ఉదయాన్నే వీధి లైట్లను బంద్‌చేయాల్సిన సిబ్బంది పట్టించుకోకపోవడంతో వీధిలైట్లు వెలుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు.

ఏళ్ల కల.. నెరవేరనున్న వేళ

- అనంతారం బిక్కవాగు వంతెన మిగులు పనులకు మోక్షం
- రూ.44 లక్షలు మంజూరు
- హర్షం వ్యక్తంచేస్తున్న మండలవాసులు, వాహనదారులు



అనంతారం బిక్కవాగుపై నిర్మిస్తున్న వంతెన

ఇల్లంతకుంట: మండలంలోని అనంతారం బిక్కవాగుపై వంతెన పనులకు మోక్షం లభించనుంది. అసంపూర్తిగా బ్రిడ్జి నిర్మించడంతో మిగులు పనులకు కలెక్టర్ రూ.44 లక్షలు మంజూరు చేశారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మిగులు పనులను ప్రారంభించారు. మండలకేంద్రం - అనంతారం మధ్యన బిక్కవాగు ఉంది. ఇల్లంతకుంట నుంచి వాహనదారులు జిల్లెల్ల క్రాసింగ్ మీదుగా జిల్లా కేంద్రానికి చేరుకుంటారు. మండలంలో ఇది ప్రధాన రహదారి. భారీ వర్షాలు కురిస్తే అనంతారం ప్రాజెక్టు మత్తడి దూకి ఈవాగు ద్వారా నీరు ప్రవహిస్తుంది. కొన్నిసార్లు వాగు దాటేందుకు ఇబ్బందిగా ఉంటుంది. 2006లో ఇద్దరు విద్యార్థులు వాగులో నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మృతిచెందారు. 2014లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణానికి రూ.34 లక్షలు మంజూరు చేసింది. కాంట్రాక్టర్ బ్రిడ్జి స్లాబ్ మాత్రమే నిర్మించి వదిలిపెట్టారు. వాహనదారులు వాగులో పైపులు వేసి మట్టిరోడ్డు పోసి రాకపోకలు సాగించారు. వాగు రాగానే అవి కొట్టుకుపోవడం, మళ్లీ పైపులు వేసి మట్టి పోయడం జరిగేది. మండల ప్రజలు ఆందోళన చేపట్టడంతో ఓ ప్రైవేట్ కాంట్రాక్టర్‌తో స్లాబ్‌ను రోడ్డుకు కలుపుతూ మట్టి రోడ్డు తాత్కాలికంగా వేయించి వదిలేశారు. ప్రమాదకరంగా ఉండడంతో వాహనదారులు బిక్కు బిక్కుమంటూ బ్రిడ్జిపై వెళ్లేవారు. బ్రిడ్జిపై ఇనుప చువ్వలు తేలి ఉన్నాయి. సైడ్‌వాల్ కూడా నిర్మించలేదు. బ్రిడ్జికి ఇరువైపులా అప్రోచ్ రోడ్డు వేయాల్సి ఉంది. మూడునెలల క్రితం అనంతారంలో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. బ్రిడ్జి మిగులు పనులపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా రూ.44 లక్షలు మంజూరయ్యాయి. ఇటీవల వంతెన మిగులు పనులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఏళ్ల కల నెరవేరనుండటంతో మండల, ప్రజలు వాహనదారులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

ఏళ్లుగా ఇబ్బంది పడ్డాం



ఇల్లంతకుంట - అనంతారం గ్రామాల మధ్య బిక్కవాగుపై బ్రిడ్జి మిగులు పనులకు నిధులు మంజూరు కావడం ఆనందంగా ఉంది. ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడ్డాం. కాంట్రాక్టర్ తొందరగా పనులు చేపట్టాలి. ఎమ్మెల్యే సత్యనారాయణకు కృతజ్ఞతలు.

– చల్ల నారాయణ, అనంతారం

త్వరగా పనులు చేపట్టాలి



బిక్కవాగుపై వంతెన మిగుల పనులను త్వరగా చేపట్టాలి. బ్రిడ్జి వద్ద రాకపోకలు సాగించే సమయంలో భయం భయంగా ఉండేది. మిగులు పనులు పూర్తిచేసేందుకు నిధులు మంజూరు చేయడం ఆనందంగా ఉంది.

– ఎర్రోజు సత్యం, ఇల్లంతకుంట

తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం



కోనరావుపేట: ధర్మారంలో అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



గంభీరావుపేట: చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ముస్తాబాద్: తల్లిపాలతో చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సూపర్‌వైజర్ అంజలి అన్నారు. బుధవారం మండలంలోని గూడెం, కొండాపూర్‌లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బాలింతలు, గర్భిణులకు తల్లిపాల విశిష్టతపై వివరించారు. గర్భిణులకు సీమంతం నిర్వహించి, పౌష్టికాహారం అందించారరు. టీచర్లు క్యారం లక్ష్మి, కిరణ్మయి, రేణ తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని ధర్మారం, మామిడిపల్లిలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమంలో బాలింతలు, గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. అంగన్‌వాడీ టీచర్ వెలిశాల రమాదేవి ఏఎన్‌ఎం బుజ్జి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలోని దోసలగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో, సముద్రలింగాపూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు తుమ్మల రేఖ, శ్వేత, మోతె కనకతార, త్రివేణి, స్రావ్య తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: గాలిపెల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, ఏఎన్‌ఎం కవిత ,ఆశా కార్యకర్తలు సరిత, తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణులు, బాలింతలకు వివరించారు.అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



వీర్నపల్లి : ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై వేముల లక్ష్మణ్

ఎల్లారెడ్డిపేట: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రాహుల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాహుల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏపీకే ఫైల్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ సైబర్ మోసాలపై వివరించారు. కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సైబర్ వారియర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఎస్సై వేముల లక్ష్మణ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్, హెడ్ కానిస్టేబుల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని రహీంఖాన్‌పేట ఆదర్శపాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. దొంగతనాలు, యూపీఐ లావాదేవీల మోసాలు, క్రెడిట్, డెబిట్ కార్డు ద్వారా జరిగే మోసాలపై విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• పరిమితికి మించి ప్రయాణికులను తరలించొద్దు

ఎల్లారెడ్డిపేట: ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై రాహుల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో ఆటో బోల్తాపడి విద్యార్థులు గాయపడిన నేపథ్యంలో బుధవారం పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

• విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

వీర్నపల్లి: బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి బుధవారం వీర్నపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు 36 సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముక్తార్ పాషా, విద్యాధికారి శ్రీనివాస్ ఎస్సై వేముల లక్ష్మణ్ మండల అధ్యక్షుడు లకుపతి నాయక్, అమ్మ ఆదర్శ కమిటీ స్కూల్ చైర్మన్ నర్సవ్వ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ వనపల్లి దేవేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కాసుగంటి రాజురావు, మండల ప్రధాన కార్యదర్శులు బీజేపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

• 24 గంటల వైద్యసేవలు అందించాలి

ఇల్లంతకుంట: మండలప్రజలకు 24 గంటల ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని మండల ఎన్‌హెచ్ ఆర్‌సీ చైర్మన్ కాసుపాక శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఉదయం9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే వైద్యం అందిస్తున్నారని, అత్యవసర సమయంలో రాత్రి పూట పట్టణ ప్రాంతాలకు ప్రైవేట్ వాహనాల్లో వెళ్లాల్సి వస్తుండటంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇంతకుముందులా 24గంటల ప్రభుత్వ వైద్యసేవలు అందించాలన్నారు.

• ఢిల్లీలో కాంగ్రెస్ నాయకులు

వేములవాడ: ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన మహాధర్నాలో పాల్గొనేందుకు నేతలు తరలివెళ్లారు. ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్‌తోపాటు వేములవాడ నాయకులు వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ రాకేష్, అర్బన్, రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లి కనకయ్య, వకుళాభరణ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఢిల్లీ జంతర్ మంతర్‌వద్ద నిర్వహించిన ధర్నాలో మండలకాంగ్రెస్ నాయకులు పాల్గొని నిరసన తెలిపారు. బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్, చక్రధర్‌రెడ్డి, శ్రీనివాస్, నర్సయ్యతదితరులున్నారు.

• గుడుంబా స్థావరాలపై దాడులు

వీర్నపల్లి: లాల్‌సింగ్ తండాలో ఎస్సై వేముల లక్ష్మణ్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. తండాకు చెందిన భూక్య సునిత, భూక్య ధర్మా ఇళ్లలో తనిఖీ చేయగా మూడు లీటర్ల సారా, 200 లీటర్ల సారాకు ఉపయోగించే ముడి సరుకులు, ఇతర పదార్థాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

• పరామర్శ

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో విద్యార్థులతో వెళ్తున్న ఆటో బోల్తాపడిన ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి రిజ్వాన్‌ను బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి, నాయకులు చల్ల సత్యంరెడ్డి, నంది నరేశ్, కిరణ్‌నాయక్, దాసరి గణేశ్ ఉన్నారు.

'ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారు'

కోనరావుపేట: ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై బుధవారం చలో హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా పలుగ్రామాల కార్మికులు, నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన, ధర్నా చేసుకునే హక్కు లేకుండా ప్రభుత్వాలు అనుసరిస్తున్న అణిచివేత ధోరణిని మానుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, గౌరవ వేతనం పెండింగ్‌లో ఉండటంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో విద్యాశాఖ కమిషనర్ ఎదుట ధర్నా నిర్వహించేందుకు వెళ్తున్న కార్మికులు, నాయకులను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్, మధ్యాహ్న భోజన కార్మికులు, తదితరులున్నారు.

పీఆర్‌సీని అమలుచేయాలి



మాట్లాడుతున్న హన్మంత్‌రెడ్డి

ముస్తాబాద్: ప్రభుత్వం ఉద్యోగుల పీఆర్సీని వెంటనే అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డి.హన్మంత్‌రెడ్డి కోరారు. ముస్తాబాద్ టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదును బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. పెండింగ్ బిల్లులను చెల్లించి, ఉపాధ్యాయులందరికి ఆరోగ్య పథకాన్ని వర్తింప చేసేందుకు ట్రస్టును ఏర్పాటు చేయాలన్నారు. మండల శాఖ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, డి.శ్రీనివాస్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హామీని అమలుచేయాలి

వీర్నపల్లి: మండలకేంద్రంలో సీపీఐ జిల్లా నాయకుడు జంగం అంజయ్య బుధవారం సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా పెన్షన్‌దారులకు ఇచ్చిన హామీని అమలుచేయడంలేదన్నారు. వికలాంగుల, వృద్ధులు, బీడీ కార్మికుల పింఛన్ పెంచుతామని హామీ ఇచ్చి అమలచేయలేదన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అక్కపల్లిలో అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యాన్ని బుధవారం పోలీసులు పట్టుకున్నారు. కొండాపూర్‌కు చెందిన నర్రాపుల కొమురయ్య అక్కపల్లిలో నివాసముంటున్నాడు. రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కొమురయ్య ఉంటున్న ఇంట్లో బియ్యం నిల్వచేశారన్న సమాచారం మేరకు దాడిచేసి 10 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ బోల్తా

కోనరావుపేట: మండలకేంద్రం శివారులో ఇసుక ట్రాక్టర్ బోల్తా పడింది. కొండాపూర్ మూలవాగు నుంచి మండలకేంద్రానికి ఇందిరమ్మ ఇళ్లకోసం ఇసుకను తరలిస్తున్నారు. ఎగ్లాస్‌పూర్‌కు చెందిన తాడూరు సాయి ట్రాక్టర్‌లో ఇసుక నింపుకుని వేగంతో వస్తుండగా కోనరావుపేట క్రాసింగ్ వద్ద వాహనం అడ్డురావడంతో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ సాయి క్షేమంగా బయటపడ్డాడు.

వివాహిత ఆత్మహత్యా యత్నం

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లికి చెందిన ఓ వివాహిత పురుగుల మందుతాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వివాహితను అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు వేధిస్తున్నాడని పురుగులమందు తాగి ఆత్మహత్య యత్నానికి యత్నించగా ఆస్పత్రికి తరలించారు. యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అంజయ్య తెలిపారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని డబుల్ బెడ్ రూం ఇళ్లలో డ్రైనేజీ వ్యవస్థను అధికారులు పట్టించుకోవడం లేదు. మురుగుకాలువలు చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. చెట్ల పొదలు పెరిగిపోయాయి. దీంతో ప్రజలు వ్యాధుల బారినపడుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజీలను శుభ్రం చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : దయాకర్, పంచాయతీ కార్యదర్శి, 9949362569

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

జయశంకర్ ఆశయ సాధనకు కృషిచేయాలి



సిరిసిల్ల టౌన్: తెలంగాణ భవన్‌లో జయశంకర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వేములవాడ అర్బన్ : జయశంకర్‌కు నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు



ఇల్లంతకుంట: రహీంఖాన్‌పేట ఆదర్శపాఠశాలలో..



బోయినపల్లి ఎంపీడీవో కార్యాలయంలో..



ఎల్లారెడ్డిపేటలో..

సిరిసిల్లటౌన్: స్వరాష్ట్ర సాధనకోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఎంతో కృషి చేశారని వక్తలు పేర్కొన్నారు. బుధవారం సిరిసిల్ల మున్సిపల్, సెస్ కార్యాలయాల్లో జయశంకర్ జయంతి సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులైన సార్ ఆశయ సాధనకు కృషిచేయాలని కోరారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.ఏ. ఖదీర్‌పాషా, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. సెస్ కార్యాలయంలో చైర్మన్ చిక్కాల రామారావు, పాలకవర్గం, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్, విశ్వకర్మల ఆధ్వర్యంలో..

సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిందం కళ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, కుంభాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. గాంధీచౌక్‌లో విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ ఐక్యసంఘం ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు చంద నగిరి గోపాల్, ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల అర్బన్ : సర్దాపూర్‌లోని 17వ బెటాలియన్‌లో జయశంకర్ చిత్రపటానికి బెటాలియన్ కమాండెంట్ ఎం.ఐ సురేశ్, బెటాలియన్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసిస్టెంట్ కమాండెంట్ జగదీశ్వర్‌రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పాఠశాల, కళాశాల కో ఆర్డినేటర్లు మెతుకు ప్రసాద్, ప్రవీణ్, రమేశ్, భరత్, శ్రీనివాస్, శంకర్‌బాబు, అనిల్ తదితరులున్నారు.

గంభీరావుపేట:గంభీరావుపేటలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో, జీపీ కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్ ఆధ్వర్యంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి నిర్వహించారు.

ఎల్లారెడ్డిపేట: మండల పరిషత్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎంపీడీవో సత్తయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మన్‌రావు, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: రహీంఖాన్‌పేట ఆదర్శపాఠశాలలో జయశంకర్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, నివాళి అర్పించారు. ప్రిన్సిపాల్ గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోనరావుపేట: పల్లిమక్తలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఏఎంసీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు సిద్దరవేణి ప్రభాకర్, అలిపిరి ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగిలో..


రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతిని నిర్వహించారు.

బోయినపల్లి: బోయినపల్లి ఎంపీడీవో కార్యాలయంలో, మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ జయంతిని వేర్వేరుగా నిర్వహించారు. ఎంపీడీవో భీమా జయశీల, పీఆర్ ఏఈ సాయితేజ, గడ్డం శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఎల్లేశ్‌యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, వీసీ నిమ్మ వినోద్‌రెడ్డి, మండల విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షుడు నర్సింహచారి తదితరులున్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఎంఈవో రాజిరెడ్డి, విద్యార్థులున్నారు.

వీర్నపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముక్తార్‌పాషా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో జయశంకర్ జయంతిని నిర్వహించారు.

నిబంధనలు పాటించాలి



తనిఖీ చేస్తున్న పోలీసులు

తంగళ్లపల్లి: స్కూల్ బస్సుల్లో విద్యార్థులను తరలిస్తున్న పాఠశాలలు విధిగా రోడ్డు రవాణా నిబంధనలు పాటించాలని ఎస్సై ఉపేంద్ర చారి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ప్రత్యేక వాహనాల తనిఖీ చేపట్టి స్కూల్ బస్సులు, హెవీ వెహికల్స్, గూడ్స్ వెహికల్స్, ఆటోలను తనిఖీ చేశారు. నిబంధనలు విరుద్ధంగా నడుపుతున్న పలు వాహనాలకు చలానాలు విధించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

చందుర్తి: యూరియా కొరతను తీర్చాలని కోరుతూ తహసీల్దార్ శ్రీనివాస్‌కు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వం ఎకరాకు రెండు బస్తాలు ఇస్తామని ప్రకటించిన ఒక్క బస్తా మాత్రమే ఇస్తున్నారని, రైతుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని సరిపడా యూరియా అందించాలన్నారు. ఇక్కడ నాయకులు సిర్రం తిరుపతి, సిరికొండ తిరుపతి, మేడిశెట్టి శ్రీహరి, మర్రి రమేశ్, కొనగంటి అజయ్, లింగంపల్లి జలేందర్ తదితరులు పాల్గొన్నారు.